జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 7 అక్టోబర్ 2024



కడివెడు కష్టాలతో 'వానకాలాన్ని' ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకుంటున్న కొత్తగూడెం జిల్లా కర్షకులకు ఇప్పుడు యాసంగి సీజన్ మరో పెద్ద గండంగా కన్పిస్తోంది. ఒకవైపు సర్కారు మోసం, మరోవైపు ప్రకృతి ప్రకోపం వంటి కారణాలతో కొట్టుమిట్టాడుతూ వచ్చిన కర్షకులను ముున్ముందు మరిన్ని కష్టాలు వెంటాడే ప్రమాదాలు కన్పిస్తున్నాయి. ఈసారి వెయ్యి ఎకరాలకు పైగానే పంటల సాగు విస్తీర్ణం తగ్గే అవకాశముందంటూ సాక్షాత్తూ సర్కారు యాసంగి ప్రణాళికే చెబుతుండడం ఇందుకు అద్దం పడుతోంది. వానకాలంలో సాగుకు ముందే ఇవ్వాల్సిన రైతుభరోసాను సీజన్ ముగిసినా ఇవ్వకపోవడం, రుణమాఫీని సక్రమంగా చేయకపోవడం, ప్రకృతి విపత్తుల సమయంలో అన్నదాతలను కనీసం ఆదుకోకపోవడం, సన్నాలకు బోనస్ ఇస్తామంటూ చెప్పి మోసం చేయడం, చివరికి కొనుగోలు కేంద్రాలనూ ఏర్పాటుచేయకపోవడం వంటి కారణాలతో అన్నదాతలు యాసంగివైపు మొగ్గు చూపేందుకు జంకుతున్నారు. దీనికితోడు యాసంగికైనా పెట్టుబడి సాయం అందుతుందో లేదోనన్న సందేహాలు వెంటాడుతుండడం, కొన్నిచోట్ల పంటకు సరిపడినన్ని సాగునీళ్లు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు కూడా తోడవుతున్నాయి.

# యాసంగైనా సాగేనా ?

2 లో

- భద్రాద్రి జిల్లాలో రెండో పంట సాగు విస్తీర్ణంపై సందేహాలు
- ప్రణాళికలో వెయ్యి ఎకరాలకు పైగా తగ్గించిన అధికారులు
- 'పెదవాగు' సహా పలు ప్రాంతాల్లో ప్రశ్నార్థకంగా 'యాసంగి'
- 'సన్నాలకు బోనస్' అంటూ చెప్పి మొహం చాటేసిన కాంగ్రెస్ సర్కారు
- 'రైతుభరోసా' రాక అప్పులతో నెట్టుకొచ్చిన అన్నదాతలు
- ఇప్పుడు యాసంగికి ఇచ్చే పెట్టుబడి సాయంపైనా అనుమానాలు

## అందాలా బతుకమ్మా.. రావే..

**ఉమ్మడి జిల్లాలో ఐదో రోజూ కొనసాగిన పూలపండుగ**

**వాడవాడలా అట్ల బతుకమ్మలతో ఆడిపాడిన ఆడబిడ్డలు**

'ఆ సింగిడిలో రంగులనే దూసి తెచ్చి.. తెల్ల చంద్రుడిలో వెన్నులలే తీసుకొచ్చి..' అంటూ ఆడబిడ్డలంతా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక పండుగకు వన్నె తెచ్చారు. ప్రకృతిని పూజించే పూల పండుగ ఉమ్మడి జిల్లాలో ఐదో రోజు ఆదివారమూ ఘనంగా కొనసాగింది. ఐదో రోజు అట్ల బతుకమ్మతో ఆడబిడ్డలందరూ వాడవాడలా సందడి చేశారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. 'అందాలా బతుకమ్మా.. రావే..' అంటూ ఆడబిడ్డలు కోలాట నృత్యాలు ప్రదర్శించారు. అలాగే, కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్‌జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లోనూ బతుకమ్మ వేడుకలు జరిగాయి. కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 20 న పిండిప్రోలు గ్రామంలో జరిగే సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

ఖమ్మం అక్టోబర్ 06 ప్రజా జ్యోతి : అక్టోబర్ 20 వ తేదీన పిండిప్రోలు గ్రామంలో జరిగే సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పద్మనాభుల పుల్లయ్య భవనంలో జరిగిన సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ మండలంలో ఇప్పటికే 24 సిపిఎం గ్రామసభలు దిగ్విజయంగా విజయవంతంగా పూర్తి చేసుకొని అక్టోబర్ 20 న మండల మహాసభలు జరుగుతున్నాయని అదే రోజు భారీ ఎత్తున మహిళా సంఘాలు యువజన సంఘాలు ఆధ్వర్యంలో ఎర్రజెండా కవాతు నిర్వహిస్తున్నట్లు ఈ మహా సభల్లో సిపిఎం పార్టీ విస్తరణ కోసం దిశ నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పద్మనాభుల సుధాకర్ పప్పుల ప్రసాద్ దాసరి మహేందర్ మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సిపిఎం గ్రామ శాఖ



కార్యదర్శి దొడ్డ లింగస్వామి సిపిఎం మాజీ కార్యదర్శులు రామనబోయిన రవి పప్పుల ఉపేందర్ పిట్టల పాపారావు చామకూరి వీరన్న దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవముగా అట్ల బతుకమ్మ వేడుకలు





ఖమ్మం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలో ఆదివారం విజయనగర్ కాలనీ 56వ డివిజన్ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఐదవరోజు అట్ల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవముగా జరుపుకున్నారు . మహిళందరూ భారీగా తరలి రావడం తో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది . చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ ఉయ్యాల పాటలతో చప్పట్లు ఆటలతో , కోలాటాలతో ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును పోటీలను ప్రారంభించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్





ఖమ్మం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : ఖమ్మం స్థానిక ఎస్ ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును రెండవ రోజు ముఖ్య అతిథిగా ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ ప్రారంభించారు . సంతోష మెమోరియల్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల నుంచి 40 క్రికెట్ క్రీడా జట్లు పాల్గొంటున్నాయి . నాయకులు మాటేటి కిరణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు . బలుసు మురళి తన స్నేహితుని పేరు మీద ఈ మ్యాచులు తన స్నేహితుని జ్ఞాపకాలు గుర్తు చేస్తూ స్నేహానికి ఉన్న విలువను మరొక్కసారి నిరూపించారన్నారు . యువత మొబైల్ లకే పరిమితం అవ్వకుండా ప్రతిరోజు కనీసం ఒక గంట బహిరంగ ఆటలు ఆడాలని సూచించారు . దీనివలన శారీరకంగా మానసికంగా చాలా దృఢంగా ఉంటారు అని సూచించారు . అలాగే పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ , సాయి కళ్యాణ్ , వియుకే ప్రాన్స్ ఉపేందర్ , నజీర్ , ఆర్గనైజింగ్ కమిటీ కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య , కొనపర్తి గోపి , ఆలేటి వెంకటేష్ , కొమ్ము మహేష్ , కే.సాయి భరత్ చౌదరి , అభి , నాని , హనీష్ , పి.సాయి , సాయి చందు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయాలి.



ఖమ్మం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యలపై ఆందోళనలు చేసి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ తెలిపారు. ఆదివారం ఎన్.ఎస్.టి రోడ్ లో 51, 52 డివిజన్ల శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బుడేన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వై విక్రమ్ మాట్లాడుతూ వీధిలైట్లు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో 51,52 డివిజన్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించి సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. నగరంలో వెంటనే అర్హత వున్న వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి రోడ్ సరితా క్లీనిక్ సెంటర్ వరుకు 100 అడుగుల రోడ్ విస్తరణ చేయాలి అని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ నుంచి నూతన బస్టాండ్ కు వెళ్ళడానికి రోడ్ కీలకమైనది అని వెంటనే రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు దేవళ్ళ వీరబాబు, భద్రం , పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు నూతన 51, 52 డివిజన్ల శాఖ కార్యదర్శులు గా చిన్న హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక అయ్యారు.

## మున్నేరు వరద బాదితులైన వందమందికి నిత్యావసర సరుకులు, భోజన ప్యాకెట్, వాటర్ బాటిల్ పంపిణి



ఖమ్మం అక్టోబర్6 ప్రజా జ్యోతి : స్థానిక ఖమ్మం నగరంలోని మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ నందు ఆదివారం స్కార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మున్నేరు వరద బాదితులైన వందమందికి నిత్యావసర సరుకులు, భోజన ప్యాకెట్, వాటర్ బాటిల్ అందించడం జరిగింది. భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా మా సంస్థ ద్వారా అందించడానికి ముందు ఉంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. పేద ప్రజలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈకార్యక్రమంలో ఈ ఫౌండేషన్ స్థాపించిన సభ్యులు రాత్లావత్ చంద్రమోహన్ రాత్లావత్ గోపాలకృష్ణ సహకరించిన ఖమ్మం వాలంటీర్ సభ్యులు ఇ. అశోక్, డి. సైదిరెడ్డి , పి. బిక్షం , బి. నాగిరెడ్డి , బి. ఉపేందర్ , కె. నాగార్జున్ , జే. శ్రీను , కె. నాగరాజు సియచ్. రామయ్య , కె. రాజ పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : లడక్ బజార్ దేశభక్త యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నటువంటి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో ఉదయం పూట పూజలు అందుకున్నారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, పత్తిపరపు సంగయ్య, బందారు నరసింహారావు, జింకల కోటేశ్వరరావు, మైలవరపు చక్రి, గద్దల విజయ్ మొదలగు వారు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు .

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



మధిర అక్టోబర్ 6 ప్రజా జ్యోతి: ఈ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నాలుగవ రోజు సందర్భంగా శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం లో దర్శనమిచ్చినారు. భక్తులందరికీ తెలియజేయునది ఏమనగా దసరా సందర్భంగా శివలింగ సింహద్వారం నుండి ప్రవేశించి అమ్మవారిని దర్శించు కొన వలసిందిగా కోరుచున్నాము . పూజ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారు ఈ శరన్నవరాత్రి సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినాము అని తెలిపినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించదరు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము. దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు







## టి ఎన్ జి ఓస్ భవన్ లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ.

ఖమ్మం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : టి ఎన్ జి ఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ వేడుక అత్యంత ఘనంగా, వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మిజమ్ముల్ ఖాన్ ఆదేశాల మేరకు టి ఎన్ జి ఓస్ భవన్ లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది . ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్దఎత్తున ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పాల్గొని గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు.తొలుత ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభసూచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి టి జి ఈ జె ఏ సి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, 54వ వార్డు కార్పొరేటర్ మిక్కిలినేని మంజులనరేందర్, పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకను నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవకాశం కలిపించినందుకు ఏలూరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణా లో అత్యంత ప్రతిష్టాత్మకమైన బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్ టి ఎన్ జి ఓస్ యూనియన్ కు అవకాశం కలిపించడం పట్ల తామంతా యావత్ ఉద్యోగులంతా హర్షంవ్యక్తంచేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతీ ఉద్యోగికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొణిదెన శ్రీనివాస్, జడ్ జయపాల్ విజయకుమార్, ఎస్ లలితకుమారి, కొమరగిరి దుర్గాప్రసాద్, పొట్టపెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, తాల్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, బుసా చంద్రశేఖర్, పెద్దినేని రాధాకృష్ణ , రవిచంద్ర, కొప్పుల దిలీప్, సెర్ప్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మన్ రావు, కందుల విజయ్, భవాని, వీణా, రవి, మన్మధరావు, ప్రవీణ్,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుక ప్రతీ ఇంటి పండుగ.ఏలూరి.బతుకమ్మ పండుగ ప్రతీ ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో భవన్ లో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాయలాడుతూ బతుకమ్మ విసిష్టతను వివరించారు. ప్రతీ ఉద్యోగి భక్తితో, ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పెర్కొన్నారు.

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తంబూరి దయాకర్ రెడ్డి.



## సొంత ఖర్చులతో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నాయకుడు కొర్ర రమేష్ దంపతులు.

పాలేరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరి దయాకర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం యువజన నాయకుడు కొర్ర రమేష్ దంపతులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.. అన్నదాన కార్యక్రమం మండల యువ నాయకుడు కొర్ర రమేష్ దాదాపు లక్ష రూపాయల స్వంత ఖర్చులతో ఏర్పాటు చెపించారు. అన్నదాన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విగ్రహ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, మండల నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్ , మాదాస్ ఉపేందర్ , భారీ వీరభద్రం , చాట్ల పరశురాం , పెరిక సింగారం గ్రామ ప్రజలు మహిళలు యువకులుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అట్ల బతుకమ్మ ఉత్సవాలు







పూల వేడుకలో ఐదో రోజు అట్ల బతుకమ్మ .

పాలేరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని పలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి బతుకమ్మ వేడుకలలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకునే ఆడబిడ్డలు ఒక్కో రోజు ఒక్కో రకమైన ప్రసాదాన్ని తయారు చేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. పసుపు, కుంకుమలతో సౌభాగ్యవతులుగా జీవించాలని కోరుకుంటారు. తమ ఇల్లు పాడి పంటలతో వర్ధిల్లాలని గౌరమ్మను వేడుకుంటారు.బతుకమ్మ.బతుకు అమ్మా అని ఆడబిడ్డలను దీవించే పండుగ. తెలంగాణ సాంస్కృతిక వైభవాల పండుగ బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ వెనుక ఎన్ని కథలు ఉన్నా ఈ పండుగలో ప్రధానమైన పాత్రను వహించేవి పూలే. పువ్వుల సంబురాల పండుగలో అప్పుడే నాలుగు రోజులు పూర్తయ్యాయి. ఈరోజు ఐదో రోజు. బతుకమ్మ పండుగలో అట్ల బతుకమ్మ పండుగ.మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధమైన ఈ బతుకమ్మ పండుగలో ఎన్నో రకాల పూలు మమేకమైపోతాయి. వాటి వాటి పుట్టుకను సార్థకం చేసుకుంటాయి. తెలంగాణలో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర వ్యాప్తంగానేకాదు ప్రపంచంలో ఎక్కడ తెలంగాణ ఆడబిడ్డలు ఉన్నా ఈ పండుగను జరుపుకుంటారు . ప్రకృతి పండుగ. వాళ్ళ గ్రామాలలోఆడబిడ్డలందరూ రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి బతుకమ్మల చుట్టూ పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా బతుకమ్మలతో, ఆడపడుచులు మురిసిపోయారు తీరొక్క పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ రోజున కూడా ప్రతీ రోజు వలెనే తంగేడు పూలు, గునుగు పూలు, కట్ల పూలు, చామంతి పూలు, మందారం, గుమ్మడి, తామర వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి అందరు ఒకచోట చేరి ఆడి పాడరు.స్థానిక పలు చెరువులలో వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## యాసంగైనా సాగేనా ?

భద్రాద్రి కొత్తగూడెం : ఈ వానకాలం సీజన్‌లో అన్నదాతలు అతలాకుతలమయ్యారు. సీజన్ ప్రారంభంలో సరైన సమయానికి వర్షాలు కురవలేదు. సుమారు రెండు నెలలు ఆలస్యంగా కురిశాయి. దీంతో కాలం ఆ మేరకు వెనుకగా కొనసాగుతోంది. తీరా పంటలు చేతికి వచ్చే సమయానికి అతిభారీ వర్షాలు ముంచెత్తాయి. కొన్ని చోట్ల పంటలు మొత్తానికి కొట్టుకుపోయాయి. ఎంత నష్టం వాటిల్లినా ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వ అందిన పాపానపోలేదు. కాస్తోకూస్తో బతికిన పంటలు చేతికి రావాలన్నా ప్రస్తుతం కొంతైనా వర్షపాతం ఉండాలి. కానీ ప్రస్తుతం అది కూడా లేదు. దీంతో పొట్టదశలో ఉన్న పంటలు చాలాచోట్ల ఎండిపోతున్నాయి. సీతారామ ప్రాజెక్టుపై గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దాని కాలువ నుంచి కనీసం చుక్కనీటినైనా అందించలేదు. కొన్నిచోట్ల చెరువులు కూడా అడుగంటుతున్నాయి. ఇక గండి పడిన కారణంగా పెదవాగులో చుక్క నీరు కూడా లేదు. దీంతో దాని ఆయకట్టు కింద ఈ యాసంగి సాగు ప్రశ్నార్థకంగానే కన్పిస్తోంది.

### బ్యాంకుల చుట్టూ తిరిగీతిరిగీ..

వానకాలం సాగు పనుల్లో నిమగ్నం కావాల్సిన కర్షకులందరినీ రుణమాఫీ పేరిట ముప్పుతిప్పలు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. హామీ ఇచ్చినట్లుగానే అందరికీ రుణమాఫీ చేయకపోవడంతో అర్హులందరూ బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. దీంతో పంటలను పట్టించుకునే అవకాశం లేకపోవడంతో పలు చోట్ల పంటలు తెగుళ్ల భారిన పడ్డాయి. అది కూడా అన్నదాతలకే పెద్ద నష్టాన్నే మిగిల్చింది.

### కదలికలేని కొనుగోలు కేంద్రాలు..

మరోవైపు వానకాలం పంటల కోసం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పెద్దగా కదలిక కన్పించడం లేదు. ఇప్పటి వరకూ ఎక్కడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చేసిన దాఖలాలు లేవు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలంటూ ఇటీవలి సమీక్షలో చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ తరువాత దాని ప్రస్తావననే పక్కనపెటేశారు. అంతకుముందు వానకాలం పంటకు బోనస్ విషయంలోనూ అలాగే చేశారు.

# చేప పిల్లల పెంపకంలో వాడే రసాయన పదార్థాలపై మత్స్యకారులకు అవగాహన శిక్షణ తరగతులు







చాప పిల్లల పెంపకంలో నీటి నాణ్యత ప్రమాణాలు

పాలేరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి: మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ మరియు క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ నెల రోజులు నేర్పించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి మరియు నిబద్ధతతో మా శాస్త్రవేత్తలు మూడు రోజుల్లోనే మత్స్య రైతులకు సంపూర్ణంగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో రైతులకు తర్ఫీదు ఇచ్చారని తెలిపారు.అదేవిధంగా చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు కావున మన మత్స్య రైతులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. అదేవిధంగా శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పెంపకంలో నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క గుణగణాలను గూర్చి వివరిస్తూ, వాటిని వాటర్ కిట్స్ సహాయంతో ఏలా నిర్ధారించాలో క్షేత్రస్థాయిలో రైతుల చేత నిర్ధారణ చేసి చూపించారు. అలాగే చేపల చెరువులలో నీటి యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.శిగ నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ చేపల పెంపకంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల గురించి, వాటి యొక్క నివారణ మార్గాల గురించి మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రైతులకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు.చివరిగా మత్స్య రైతులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా నుంచి మత్స్య శాఖ సహకార సంఘం నుంచి సుమారు 25 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.